01ATP15F_01ATP15F.qxd 15-02-2023 PM 11:14 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 16 ఫిబ్రవరి 2023 పేజీలు : 04

అనంతలో నారా లోకేష్ పాదయాత్ర

- మార్చి 09, 10 తేదీలలో కొక్కంటి క్రాస్ వద్ద జిల్లాలోకి ప్రవేశం

- మడకశిర, హిందూపురం, రాయదుర్గం మినహా అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర

- దాదాపు 35 రోజులు లోకేష్ జిల్లాలో పాదయాత్ర

లోకేష్ పాదయాత్ర ఫైల్‌ఫోటో

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి యువనాయకుడు నారా లోకేష్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్రకు రూట్ మ్యాప్ రూపొందించే పనిలో టిడిపి నాయకులు ముళ్లగుళ్లాలు పడుతున్నారు. నారా లోకేష్ పాదయాత్రలో భాగంగా రోజువారి రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు ఆ పార్టీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. మొదట్లో కదిరి నియోజకవర్గానికి సంబంధించి రూట్ మ్యాప్‌ను విడుదల చేసే పనిలో టిడిపి నేతలు సమాలోచన చేస్తున్నారు. మార్చి 9, 10 తేదీల్లో కొక్కంటి క్రాస్ వద్ద అనంతపురం జిల్లాలోకి లోకేష్‌పాదయాత్ర ప్రవేశించే అవకాశం ఉంది. చిత్తూరు జిల్లా నుంచి కొక్కంటి క్రాస్ మీదుగా సత్యసాయి జిల్లాలోకి ప్రవేశించి మొదట్లో కదిరి శాసనసభ నియజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకోనున్నారు. వివిధ వర్గాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలుసుకుని వారి సమస్యలను తెలుసుకోనున్నారు. జనవరిలో కుప్పం నియోజకవర్గం నుంచి యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో పర్యటిస్తూ ప్రభుత్వ వ్యతిరేక చర్యలపైన ధ్వజమెత్తారు. సీఎం జగన్‌పై విమర్శలు గురిపిస్తున్నారు. లోకేష్ పాదయాత్రపై టీడీపీ శ్రేణుల్లో మంచి స్పందన లభిస్తోందని, టీడీపీ వారు సంతోషంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేయాలని ఇటు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ నేతలు, అటు అనంతపురం జిల్లా టీడీపీ నేతలు భారీ సన్నాహాల్లో ఉన్నారు. సత్యసాయి జిల్లా టీడీపీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులుకాలవ శ్రీనివాసులు నేతృత్వంలో లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు భారీ సన్నాహాలు చేస్తున్నారు. దాదాపు 35 రోజులపాటు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాదయాత్ర కొనసాగే అవకాశం ఉంది. మడకశిర, హిందూపురం, రాయదుర్గం శాసనసభ నియోజకవర్గాలు మినహా, మిగతా 11 శాసనసభ నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్ర కొనసాగే విధంగా వ్యూహరచన చేస్తున్నారు. కొక్కంటి క్రాస్ వద్ద మార్చి 9, 10 తేదీల్లో కదిరి నియోజకవర్గంలోకి ప్రవేశించిన తర్వాత పుట్టపర్తి, ధర్మవరం, పెనుకొండ, రాప్తాడు, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, అనంతపురం, తాడిపత్రి నియోజకవర్గాల మీదుగా లోకేష్ పాదయాత్ర కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర ముగిసిన తర్వాత కర్నూలు జిల్లాలో చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో లోకేష్ పాదయాత్ర ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎలా కొనసాగుతుంది.. ప్రజల నుంచి ఏ విధంగా స్పందన ఉంటుందన్నది చర్చనీయాంశంగా మారింది.

మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ తీసుకెళ్దాం

- పార్టీకి ప్రజలకు గృహ సారధులే విజయసారధులు - జగనన్నే మా భవిష్యత్తును జయప్రదం చేద్దాం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపి, నేతలు, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి వివరించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నూతనంగా నియమితులైన గృహ సారధులకు సూచించారు. నూతనంగా నియమితులైన గృహ సారధులకు అవగాహన సదస్సును నగరంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య, నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. గృహ సారధులు పార్టీకి, ప్రజలకు వారధులుగా పని చేయాలని సూచించారు. మార్చి 18 నుంచి నిర్వహించే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని, గడప వద్దకే అవినీతి రహిత పాలన అందిస్తుండటం వల్ల వైసీపీ పట్ల ఆదరణ కనిపిస్తున్నారన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రతిపక్షాలు బలహీనంగా ఉన్నాయన్నారు. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పట్ల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అడ్డుకోవడం కోసం అనేక కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రతిపక్ష పార్టీల కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కుంటూనే రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరును వివరిద్దామని పిలుపునిచ్చారు. అర్బన్ నియోజకవర్గంలో సైతం రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మనం చేసిన మంచిని, నాటి టిడిపి పాలనలో వైఫల్యాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాలనలో 83 శాతం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని, స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ తీరుగా సంక్షేమ పథకాలు అమలు కాలేదన్నారు. నాటి పాలనకు, నేటి పాలనకు తేడాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గృహ సారధులపైనే ఉందన్నారు. నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డియాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లోనూ వైసీపీ జెండా ఎగరవేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యాన్ని అనంతపురం నుంచి ప్రారంభిద్దామని, తొలుత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జెపిఎస్ కన్వీనర్లు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, చింతకుంట మధు, చింతా సోమశేఖర్‌రెడ్డి, లక్ష్మన్నలతోపాటు వైసీపీ నేతలు, పలువురు కార్పోరేటర్లు, పలు కార్పోరేషన్ల డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

చట్టం మీ చుట్టమా..

- పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- ప్రతిపక్షాలపై కదలికలపై ఆంక్షలు

- మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

చట్టం మీ చుట్టమా.. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. బుధవారం అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మా భవిష్యత్తు మారుతుందని ప్రజలు రాష్ట్రంలో ఒక్క ఛాన్స్ ఇస్తే, పరిపాలన మరచి, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని పేర్కొన్నారు. నీకు అవకాశం ఇచ్చినప్పుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అందరి భద్రత కోసం రాష్ట్రం సుభిక్షంగా ఉండటం కోసం అహర్నిశలు, శ్రమించాలి. అడపాదడపా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టామని దాని ద్వారా పరిపాలన బ్రహ్మాండంగా జరుగు తోందని భావించడం సరైంది కాదన్నారు. మొత్తం పోలీసు వ్యవస్థను రాజకీ య ప్రయోజనాల కోసం సొంత జెండా కోసం వినియోగించుకోవడం సరైన పంతా కాదన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. ఇటీవల తాడేపల్లి గూడెంలో రాణి అనే అంధ బాలికను కుక్కల రాజు అనే నేరారోపణలు ఉన్న వ్యక్తి మానభంగం చేసి, హత్య చేస్తే ఏ విధమైన చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో ఈ నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అత్యాచారాలకు, నేరాలకు ఎటువంటి చర్య లు తీసుకున్నారో చెప్పాలన్నారు. పోలీసు వ్యవస్థ మీద విశ్వాసం సన్నగి ల్లుతోందని పోలీసులు ఏం చేస్తారులే అన్న భావన నేర చరితులలో కనిపిస్తే అక్కడ అశాంతి చెలరేగి నేరాలు హెచ్చు మీరుతాయన్నారు. అందుకు ఉదాహరణగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిలుస్తోందని, ముఖ్య మంత్రి పూర్తిగా తన బాధ్యతలను విస్మరించారని ఆరోపించారు. నిజాయితీగా నిష్పక్షపాతంగా పనిచేసే పోలీసు అధికారులను పెట్టుకుంటే చట్టమంటే భయం ఉంటుం దన్నారు. ప్రజల్లో ఆందోళన నెలకొందని, రాష్ట్రంలో షిప్పుల్లో ట్రక్కుల్లో టా క్సీ డిక్కీలో మాదకద్రవ్యాలు దొరుకుతూ ఉంటాయని, దేశంలో ఎక్కడ దొరి కినా దానికి మూలాలు ఏపిలోనే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం లో విచ్చల విడిగా గంజాయి, హెరాయిన్ సరఫరా అవుతుంటే పోలీసు వ్యవ స్థ ఏం చేస్తోందని, మాదక ద్రవ్యాల సరఫరాలో పెద్ద ల హస్తముందా.. అందుకోసం ప్రభుత్వం ఏమైనా ఉదాసీనంగా వ్యవ హరిస్తుందా అన్న అనుమానా లు ప్రజల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఎక్కడి కక్కడ నియంత్రిస్తే రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు ఎలా వస్తాయని దొరికిన వ్యక్తులను కఠిన ంగా శిక్షిస్తే, పునరావృతం కావు కదా అన్నారు. దానికి బాధ్యత ముఖ్య మంత్రిది కాదా అన్నారు. 2019లో వివేకాహత్య జరిగితే తెలుగుదేశం నాయకులు పాత్ర ఉందని ఆ రోపించారని పేర్కొన్నారు. ఆయన కూతురు డాక్ట ర్ సునీత నిత్యం పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కినింధితులను కఠినంగా శిక్షించాలని కోరుతున్నా చర్యలు లేవన్నారు. సొంత బాబాయ్ హత్య దోషులను నాలుగు సంవత్సరాలుగా శిక్షించలేదంటే సామాన్య ప్రజ లకు ఏం న్యాయం జరుగుతుందన్నారు. అసాంఘీక కార్యకలా పాలకు ఏపి పుట్టినిల్లుగా మారుతోందని ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలన్నారు.

నారా లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తున్న ప్రభుత్వం

రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని, చీకటి జీవోల పేరుతో ఇబ్బం దులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. నారా లోకేష్ పాదయాత్రకు అడు గడుగునా ఆటంకాలు కల్పిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొ న్నా రు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు కలిగించినా పాదయాత్ర ఆగదన్నారు. స్థాని క శాసనసభ్యుల క నుసన్నల్లో పోలీసులను వాడుకుని ప్రతిపక్షాలను అణ చాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలో హిట్లర్, ముసోలిని లా ంటి నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని గుర్తుంచు కోవాలని పేర్కొ న్నారు. ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడుతుంటే పోలీసులను ఉసిగొల్పి కేసులను పెట్టి మానసికంగా హింసిస్తున్నారని, రాష్ట్రంలో ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. వివేకా హత్య కేసులో మీ కుటుంబ వ్యక్తులపై ఆరో పణలు ఉన్నాయని వెంటనే వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

యోగ, ధ్యానంతో ఒత్తిడిని జయించవచ్చు

-ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ -యోగమాస్టర్ రాఘవేంద్రరాజు

స్ట్రెల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతున్న ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, పోలీస్ సిబ్బందికి మానసిక ఒత్తిడిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

మనిషి దైనందిక జీవితంలో యోగ, ధ్యానం అంతర్భాగం అవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తిలోని ఎస్పి కార్యాలయంలో వ్యక్తిగత భద్రతా సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులకు స్ట్రెస్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో పోలీసులు మానసిక ఒత్తిడికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ అవగాహన కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరంతర పోలీసు విధుల్లోఎదురయ్యే సవాళ్ళను ఎదుర్కొనేందుకు మానసిక ప్రశాంతత అవసరమన్నారు. వాటన్నిటిని నివృత్తి చేసే యోగా మాస్టర్ రాఘవేంద్రరాజు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒత్తిడి, భావోద్వేగం...అనారోగ్యానికి మూలం

-యోగమాస్టర్ రాఘవేంద్రరాజు

నేటి యాంత్రిక ప్రపంచంలో మనిషి మానసిక ఒత్తిడికి గుకావడమే అనారోగ్యానికి మూలమని యోగా మాస్టర్ రాఘవేంద్రరాజు విశదీకరించారు. పోలీసు విధులు ఎంతో కష్టతరమైనవన్నారు. నిరంతరం నూతన సవాళ్ళను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అటువంటిరక్షక బటులు నిరంతరం ఒత్తిడికి గురైన తరుణంలో మానసిక ప్రశాంతత కోల్పోతూ ఉంటారన్నారు. వాటి వల్ల అనారోగ్యసమస్యలు తలెత్తుతూ ఉంటాయన్నారు. అటువంటి సమయంలో వైద్యులను సంప్రదించి మందులు మాత్రలకు అలవాటు పడుతున్నారని, కొన్ని సందర్భాల్లో వాటి వల్ల దీర్ఘకాలిక వ్యాధులైనటువంటి మధుమేహం, గుండెజబ్బుల బారిన పడే అవకాశం ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తలతో అటువంటి రుగ్మతలకు దూరం అవ్వచ్చని మనిషి మానసిక ప్రశాంతతకు మించిన సంపద వేరొకటి లేదన్నారు. యోగధ్యానంతో ఎంతటి ఒత్తిడి అయినా భావోద్వేగాన్ని అయినా జయించవచ్చన్నారు. పోలీసు సిబ్బంది అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ నివృత్తికలిగించారు. ఈ సందర్భంగారాఘవేంద్రరాజులును ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, ఎఎస్పి రామకృష్ణప్రసాద్, ఏఆర్‌డిఎస్పి విజయ్‌కుమార్‌లు శాలువ, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్యూరిటీ వింగ్ ఆర్ఐ నారాయణ, జిల్లాలోని పిఎస్‌ఓలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

యోగా మాస్టర్ రాఘవేందర్ రాజులును సన్మానిస్తున్న ఎఎస్పి, డిఎస్పిలు

భక్తులకు కొంగు బంగారం హేమావతి

హేంజేరు సిద్ధేశ్వరస్వామి

- 18 నుంచి మహా శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం

నొళంబ కాలం నాటి సిద్ధేశ్వరస్వామి దేవాలయం, హేమావతి హేంజేరు సిద్ధేశ్వరస్వామి

వివరాలు 4లో...

అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ వివాహ రిసెప్షన్ గురువారం తిరుపతిలో అట్టహాసంగా జరిగింది.

02ATP27_02ATP27.qxd 15-02-2023 PM 10:14 Page 1

పోలింగ్ బూతులను సందర్శన

పోలింగ్ బూతులను పరిశీలిస్తున్న పోలీసు, రెవెన్యూ అధికారులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి మొదలైంది. అధికారులు పోలింగ్ బూతుల సందర్శించి పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన రెండు బూతులను పరిశీలించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బూతులను కళ్యాణదుర్గం డిఎస్పీ శ్రీనివాసులు, రాయదుర్గం రూరల్ సిఐ యుగందర్, తహశీల్దారు సుబ్రమణ్యప్రసాద్, డి.టి.బసవకుమార్, ఎస్.ఐ.రామకృష్ణారెడ్డిలు ఎన్నికల బూతులను పరిశీలించారు. ఈ సందర్భగా డిఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ బూతుల్లో నెట్ పనిచేస్తుందా లేదా సిసి కెమరాల పనితీరు గదుల విశాలం తదితర అంశాలను పరిశీలించేందుకు వచ్చామన్నారు. మార్చి 12 ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, 13కౌంటింగ్ ఉంటుందుని డిఎస్పీ విలేకరులకు తెలిపారు.

సమస్యల పరిష్కరంకు డిమండ్...ఏపీటీఎఫ్

తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

డి.హిరేహాళ్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ నేతల ఆదేశం మేరకు ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారించాలని డి.మాండ్ చేస్తూ డి.హిరేహాళ్ ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జి.మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు కె.ఎన్.పద్మశ్రీ, కార్యదర్శి బి.జిఫర్, ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దారు సుబ్రమణ్యప్రసాద్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం మాటతప్పక, మడిమ తిప్పక డిసిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని పెండింగ్ డిఏలను వెంటనే చెల్లించాలని, ప్రతి నెల ఒకటవ తారీకున జీతాలు చెల్లించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. యాప్‌ల భారం తగ్గించి బోదన చేయుటకు సమయం కల్పించాలని, బోదనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, ఉపాధ్యాయులు దాచుకున్న సొమ్మును వెంటనే చెల్లించాలని, 3,4,5 తరగతుల విలీనం రద్దు చేయాలని, ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురిచేసే విధానాలను విడనాడాలని అందులో పొందపరచారు. కేవలం బోదన చేసేందుకు సమయం కేటాయించేలా చర్యలు చేపట్టాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ వారిని రెగులర్ చేయాలని, పరిష్కరించకుండా నాన్పుడు దోరణి సాగిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంకు వారు మనివి చేస్తున్నట్లు వినతి పత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యాయులు దేవరాజునాయక్, ధనుంజయ, ప్రభాకర్, రవింద్ర, చన్నవీరస్వామి, లింగయ్య, వీరేష్ లు పాల్గొన్నారు.

శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన టిడిపి నేతలు

శ్రీమంతం కార్యక్రమానికి హాజరైన దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండలంలోని పాపంపల్లి గ్రామానికి చెందిన కర్లకుంట లావణ్య కుమార్ ఆహ్వానం మేరకు ఆయన భార్య శ్రీమంతం కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరిలు హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, గడ్డం రామాంజినేయులు, పాలబండ్ల రామన్న, నారాయణస్వామి, గరికపాటి కిషోర్, భీమలింగ, రాజేష్, దాసరి గోపి, మల్లికార్జున చౌదరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురం గ్రామానికి చెందిన సొసైటి అంజినప్ప అల్లుడు శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న అతని వైద్య ఖర్చుల నిమిత్తం కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్ట నారాయణ, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, పార్లమెంట్ కార్యదర్శి అండ్ క్లస్టర్-6 ఇన్‌చార్జ్ తలారి సత్తి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధన ఉల్లంఘించినందుకు ముఖ్యమంత్రిపై కేసు నమోదు చేయాలి

- తేదేపా నాయకులు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నేతలు

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లాలో బహిరంగ సభ నిర్వహించినందుకు ఆయనపై ఉన్నతాధికారులు వెంటనే కేసు నమోదు చేయాలని బుధవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల నుంచి చేపడుతున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తాము కుందుర్పి మండలంలో నిర్వహిస్తే తనతోపాటు 19 మందిపై కేసు నమోదు చేశారని ఇదే నిబంధన ముఖ్యమంత్రికి కూడా వర్తిస్తుందని గుర్తు చేశారు. తమపై ఎన్నికల నిబంధనను కూడా సాకుగా చూయించి కేసులు బనాయించి రాజారెడ్డి రాజ్యాంగాన్ని కొనసాగిస్తున్నారని రాజ్యాంగ బద్దంగా తమపై కేసు నమోదు చేసి ఉంటే జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయటం బహిరంగ సభ నిర్వహించటం విషయంపై కూడా ఉన్నతాధికారులు వెంటనే కేసు నమోదు చేయాలని ఉమా మహేశ్వరనాయుడు డిమాండ్ చేశారు.

ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

సమీక్ష నిర్వహిస్తున్న తహశీల్దార్, కమీషనర్

హిందూపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మార్చిలో జరగనున్న ఎంఎల్సీ ఎన్నికల ఏర్పాట్లపై బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, మున్సిపల్‌కమీషనర్ వెంకటేశ్వరరావులు పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పట్టణంలోని ఎంజిఎం పాఠశాలలో గ్రాడ్యుయేట్ ఎన్నికలకు 6 పోలింగ్ బూతులు, ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలకు ఒక పోలింగ్ బూతు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.

విగ్రహం ఏర్పాటు విజయవంతం చేయండి

మాట్లాడుతున్న బలిజసంఘం నాయకులు

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటును విజయవంతం చేయాలని బలిజసంఘం నాయకులు కోరారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల్ గోపాల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు గురువారం ఉదయం 10 గంటలకు జరిగే విగ్రహావిష్కరణలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటరాముడు, నారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ రెప్రజెంటీవ్ కార్యవర్గం ఎన్నిక

ఎన్నికైన కార్యవర్గం

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : సేల్స్ మెడికల్ రెప్రజెంటీవ్ ఎన్నిక బుధవారం పట్టణంలోని ఐఎంఎ హాల్‌లో జరిగింది. ఎన్నికల అధికారులు విశ్వనాథ్, మంజునాథ్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యవర్గానికి నూతన అధ్యక్షునిగా రామ్మూర్తి, కార్యదర్శిగా సుబ్రమణ్యం, కోశాధికారిగా మునీర్, ఉపాధ్యక్షులుగా హరికృష్ణ, లోకేష్, రామ్మోహన్, మహబూబ్‌బాష, తదితరులను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి కార్యవర్గసభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

గృహ సారధుల సమావేశం

మాట్లాడుతున్న గృహ సారధుల కన్వీనర్

బెలుగుప్ప, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల కేంద్రంలో వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజు ఎంపిపి పెద్దన్న, మండల గృహ సారధుల మండల కన్వీనర్ దుద్దుకుంట రామాంజినేయులు పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ.. 17వ తేదీన జరిగే గృహ సారధుల సమావేశానికి మండలంలో ఉండే వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మండల వైఎస్ఆర్ నాయకులు హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల సచివాలయ కన్వీనర్లు రామాంజినేయులు మాట్లాడుతూ.. ఈ మండలంలో పని చేసే గృహ సారధులు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి జగన్ స్టిక్కర్‌ను అతికించాలని, రాబోయే 2024 ఎన్నికల్లో 175కి 175 సీట్లు సాధించాలని మన జగన్‌మోహన్‌రెడ్డి పట్టుదలతో ప్రతి ఒక్కరూ వైకాపా నాయకులు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని, కావునప్రతి సభకు అందరూ హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ శ్రీనివాసులు వైస్ ఎంపిపి వెంకటరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కరుణాకర్, పూల ప్రసాద్, రమణేపల్లి సర్పంచు రమేష్, ఆవులన్న తిప్పయ్య, దుద్దేకుంట హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయానికి 9 గంటలు పగటి పూట విద్యుత్ ఇవ్వండి

- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : పట్టణంలోని విద్యుత్ భవనంలో విద్యుత్ లోకఅదాలత్‌లో భాగంగా అధికారులకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి వినతిపత్రం అందజేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వేసవి రాకముందే విద్యుత్ సమస్యలు అధిక మయ్యాయని ప్రభుత్వం మాత్రం వ్యవసాయానికి 9 గంటలు పగటిపూటే ఇస్తామని మాటలు చెప్పడమే తప్పా ఆచరణలో మాత్రం 7 గటలు కూడా ఇవ్వకపోగా అది కూడా అర్థరాత్రి సమయంలో ఇస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కుందుర్పి మండలంలో కొన్ని చోట్ల 11కెవి వైర్లు మార్పు చేస్తామని అధికారులు చెప్పి ఇప్పటికీ నెల రోజులు గడుస్తున్నా వాటిని మార్చకపోవడంతో పదేపదే జంపర్లు ఎగిరిపోవడంతో విద్యుత్ సమస్య అధికమైందన్నారు. ఇప్పటికే చాలా సబ్ స్టేషన్ల వద్ద రైతులు ధర్నాలు చేపట్టారని ఈ విషయం దృష్టిలో ఉంచుకుని రానున్న వేసవి తట్టుకునే లాగా విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. లేని పక్షంలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద, ఈఈ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జే శివశంకర్, గడ్డం రామాంజినేయులు దాసరి గోపి, మల్లికార్జునచౌదరి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి

బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో గ్రామీణప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఆయా శాఖల అధికారులు నివేదికలు వివరించారు. కొందరు అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కాకపోవడంతో సభ్యులు తమ సమస్యలు ఎవరికి చెప్పాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అన్ని శాఖల అధికారులు సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని, ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ వెంకటనాయుడులు సూచించారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి సభ్యురాలు ప్రభావతి, వైస్ ఎంపిపి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్‌లో ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం

ప్రమాదంలో మృతి చెందిన మోహన్

అగళి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని ఉల్లేకెర బైపాస్ రోడ్డు వద్ద 10 సింగిల్ బస్సు, ద్విచక్ర వాహనం ప్రమాదంలో యాక్సిడెంట్ జరగడంతో మోహన్ (27) అక్కడికక్కడే మృతిచెందగా భూతరాజు కెంకెర కాలు విరగడంతో పరిస్థితి విషమంగా ఉంది. మృతుడు మోహన్ కదిరేపల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఉల్లేకెర వద్ద ఇప్పటికీ ఇది రెండో ప్రమాదం ఉల్లేకెర బైపాస్ వద్ద శిరా పక్క నుంచి వస్తున్న 10 సింగిల్ బస్సు, ద్విచక్ర వాహనానికి ప్రమాదం జరగడంతో మోహన్ అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలానికి ఎస్ఐ లావణ్య, ఎఎస్ఐ శ్రీరాములు, బషీర్, పోలీసు సిబ్బంది హాజరయ్యారు. మోహన్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సిరివారలో కుంభోత్సవం..... మంత్రి శ్రీరాములచే పూజలు



సిరివార కుంభోత్సవంలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి శ్రీరాములు

బళ్లారి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ; బళ్లారి రూరల్ క్షేత్రం పరిధిలోని సిరివార గ్రామంలోని గ్రామదేవత శ్రీ నుంకులమ్మదేవి కుంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు, రవాణాశాఖ మంత్రి, ఎస్టీ వర్గాల సంక్షేమశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.శ్రీరాములు పాల్గొని శ్రీ సుంకలమ్మవ్వదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంలో మాట్లాడిన ఆయన సిరివార గ్రామప్రజలకు ఆరాధ్యదైవమైన శ్రీ సుంకులమ్మదేవి గ్రామప్రజల ఆరోగ్యం కాపాడాలని, శక్తిస్వరూపిణి, సర్వరోగవినాసిని, నిత్యనిర్మలరూపిణిగా దేవత గ్రామంలో వెలిసిందని, దేవీకృపతో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని పేర్కొన్నారు. సుంకులమ్మదేవి గుడి జీర్ణోద్ధరణకు తగినన్ని నిధులు మంజూరుచేసి అభివృద్ధిపరుస్తామని చెప్పారు. దీనికి ముందు మంత్రి టాపులేని వాహనంలో గ్రామంలోని ప్రముఖ రోడ్లపై రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు. ఈ సందర్భంలో బళ్లారి మాజీ ఎంపీ జె.శాంత, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో గ్రామంలో పండగ వాతావరణం నెలకొనడంతో బళ్లారి రూరల్ స్టేషన్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆశ్రయ యోజన ఇళ్ల నిర్మాణం..... పనుల్లో అలక్ష్యం వహించిన అధికారులపై డి.సి. చర్య

ముండ్రగి వద్ద పేదల కోసం నిర్మిస్తున్న ఆశ్రయ యోజన ఇళ్ల సముదాయం

బళ్లారి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ; నగరశివారులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఆశ్రయ యోజన ఇళ్ల పనులకు సంబంధించి తాగునీటి సరఫరా, యూజీడీ మండలి అధికారులు అలక్ష్యం కారణంగా లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో కేయూడబ్ల్యూఎస్‌కు చెందిన ముగ్గురు అధికారులపై చర్యకు జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి సూచన చేశారు. ఈ నేపథ్యంలో బళ్లారి మహానగరపాలికె కమిషనర్ రుద్రేష్ స్థానిక బ్రూస్పేట పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు పత్రం రాసి కేయూడబ్ల్యూఎస్ మండలి చీఫ్ ఇంజనీర్ రమేష్‌కుమార్, ఈఈ గంగాధర్‌గౌడ, ఏఈఈ సుకుమునిలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సార్వజనికుల కు ఇబ్బంది కలిగించిన నేపథ్యంలో ఈ చర్య తీసుకోవాల్సిందిగా జిల్లాధికారి పాలికె కమిషనర్ రుద్రేషకు సూచించగా, ఈ మేరకు ఆయన బ్రూస్పేట పోలీస్‌స్టేషన్‌లో అధికారులపై ఫిర్యాదు చేయడం సార్వజనికుల్లో బుధవా రంనాడు చర్చనీయాంశమయ్యింది. ఇళ్ల లేని నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు ఆశ్రయ యోజన కింద మహానగరపాలికె యంత్రాంగం, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా నగరశివారులోని ముండ్రగి వద్ద బృహత్ ఇళ్ల సముదాయాన్ని చేపట్టింది. ఇటీవలే తొలి విడతలో భాగంగా ఫేజ్-1 గృహ సముదాయంలో లబ్ధిదారులకు ఇళ్ల కేటాయించారు. అయితే అందులో నివసించేందుకు ప్రధాన మౌలిక వసతులు లేకపోవడంతో జిల్లాధికారికి లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లాధికారి సదరు అధికారులపై చర్యకు పాలికె కమిషనర్‌కు సిఫారసు చేశారు. ఆశ్రయ యోజన కింద నిర్మించిన ఇళ్లకు రూ.30 కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా పైపులైన్ల నిర్మాణం, అండర్ డ్రైయినేజీ నిర్మాణం వ్యవస్థ పనులను చేసేందుకు బెంగళూరుకు చెందిన కాంట్రాక్టర్‌లకు అప్పగించడం జరిగింది. అయితే ఇప్పటివరకు పనులు పూర్తిగాక కాంట్రాక్టర్‌లు పత్తా లేకుండాపోయారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే ఇలా జరిగిందని విచారణలో తెలుసుకున్న జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి సదరు స్థలాన్ని సందర్శించి పరిశీలన జరిపారు. అధికారుల తప్పిదం వల్లే ఇదంతా జరిగినట్లు గమనించి, వారిపై చర్యకు దిగారు.

లింగాయత సమాజానికి అల్పసంఖ్యాకులుగా గుర్తించాలి

- కేంద్రానికి ప్రతిపాదన పంపాలంటూ లింగాయతుల డిమాండ్

డి.సి. కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న లింగాయత సమాజం నాయకుడు

బళ్లారి, ఫిబ్రవరి15, ప్రభాతవార్త ; కర్ణాటక లింగాయత సమాజం స్వతంత్ర్య ధర్మ సమాజానికి ఉన్నదని, ఈ సమాజానికి అల్పసంఖ్యాకుల ధర్మసమాజంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను పంపాలని, తమ ఇతర న్యాయయుత డిమాండ్లను పరిష్కరించాలని లింగాయత సమాజానికి చెందిన వివిధ సంఘసంస్థల పదాధికారులు డిమాండ్ చేశారు. బళ్లారిలో బుధవారంనాడు జిల్లాధికారి కార్యాలయంలో ప్రదర్శన జరిపి వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. లింగాయత ధర్మమహాసభ బళ్లారిజిల్లాశాఖ అధ్యక్షుడు కె.బసవన్న గౌడ, బసతత్వపర సంఘసంస్థల సమాఖ్య నాయకులు నిష్టిరుద్రప్ప, జాతీయ బసవదళంకు చెందిన వచనశ్రీ, శివశంకర్‌లు రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజబొమ్మైకి వినతిపత్రాన్ని ఈ సందర్భంలో అందజేశారు. పలుమార్లు తాము లింగాయత సమాజాన్ని అల్పసంఖ్యాకుల సమాజంగా గుర్తించాలని విజ్ఞప్తి చేశామని, లింగాయత ధర్మం, స్వతంత్ర్య ధర్మంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి కేంద్రప్రభుత్వానికి పంపిన విశ్రాంతన్యాయమూర్తి డా.నాగమోహన్‌దాస్ నివేదిక కేంద్ర ప్రభుత్వం నుంచి తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి వాపసు పంపడం విషాధకరనీయమని, దీనిని తిరిగి రాష్ట్ర ప్రభుత్వం పున: ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వానికి మరొకసారి ఆమోదముద్రకు పంపాలని వారు డిమాండ్ చేశారు. సుమారు వందలాది మంది లింగాయతీ సమాజానికి చెందిన ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధం

-రైతు నాగన్నకు రూ.10వేలు నష్టం

గడ్డివాము తగలబడుతున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని బూదగవి గ్రామంలో బుధవారం మధ్యాన్నం జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాము ఒకటి దగ్ధంకాగా గ్రామానికి చెందిన రైతు నాగన్నకు 10వేల రూపాయలు ఆస్తినష్టం సంభవించింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బీడీ కాల్చి నిర్లక్ష్యంగా పడివేసిన క్రమంలో గడ్డివామికు నిప్పంటుకున్నట్లు తెలుస్తోంది. మంటలు చెలరేగడంతో స్థానిక అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగా వారు గ్రామానికి చేరుకొని మంటలు చుట్టుప్రక్కలకు వ్యాపించకుండా అదుపుచేశారు.

విడపనకల్లు ఎఫ్‌పీసీఎస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోండి

-ఎఫ్‌పీసీఎస్ ద్వారా ఎరువుల పంపిణీ పునరుద్ధరించండి

-విలేఖరుల సమావేశంలో వివిధ గ్రామాల రైతులు

విలేఖరులతో మాట్లాడుతున్న రైతులు

ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న, ముగ్గురు సంతానం కలిగి చైర్మెన్‌గా కొనసాగే అర్హతలేని విడపనకల్లు ఎఫ్‌పీసీఎస్ చైర్మెర్ శ్రీరాములను తొలగించి కొత్త కమిటీను ఏర్పాటు చేసి అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో రైతులకు సకాలంలో ఎరువులు పంపిణీ జరిగేలా చూడాలని పలువురు రైతులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక గవిమఠం ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఓబుళప్ప, విజయభాస్కర్, సురేంద్ర, మల్లికార్జున, ఓబన్న, నరసింహులు, మల్లికార్జున తిమ్మన్న, గౌడ, ఎర్రస్వామి, చంద్ర, దేవేంద్రప్ప, బసవరాజు తదితరులు మాట్లాడారు. చైర్మెన్ రైతులకు పంట రుణాలు, ఎరువులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. రైతులు ఎరువుల కోసం 16 కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. గత 30 సంవత్సరాల్లో ఎప్పుడూ ఎరువుల గోదాములు మూతపడలేదని చైర్మెన్ సొంత ప్రయోజనాల కారణంగా ఈ దుస్థితి నెలకొందన్నారు. వచ్చిన ఎరువులను అధిక ధరలకు అమ్ముకున్నారని వచ్చిన సొమ్మును సంఘానికి కట్టకుండా సొంతానికి వాడుకున్నారని ఆరోపించారు. సంబంధితశాఖ అధికారులు వెంటనే స్పందించాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ, టీడీపీ అవకతవకలకు పాల్పడున్నాయి

-పీడీఎఫ్ అభ్యర్థులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డిలను గెలిపించండి-ఉరవకొండలో నిర్వహించిన ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్

పట్టభద్రులను కలిసి కరపత్రాలు ఇస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ఉరవకొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మార్చి 13న జరుగన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ పార్టీలు పెద్దఎత్తున అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడాలని చుస్తున్నాయని ఆ పార్టీలకు బుద్ధిచెప్పి సామాన్య మధ్యతరగతి వర్గానికి చెందిన ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పీడీఎఫ్) పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా॥పోతుల నాగరాజు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిలను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ కోరారు. బుధవారం ఆయన పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా॥పోతుల నాగరాజుకు మద్దతుగా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గేయానంద్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 22న పోతుల నాగరాజు నామినేషన్ దాఖలు కార్యక్రమం అనంతపురంలో జరుగుతుందని పట్టభద్రులందరూ తరలిరావాలన్నారు. ఇదివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువగా ఉండేది కాదని ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు. మేధావులు, చదువుకున్నవారుకు బదులు రాజకీయ నాయకులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొంటున్నారన్నారు. పీడీఎఫ్‌కు ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్సీలు ఉన్నారని ప్రస్తుతం బరిలో నిలిచిన పోతుల నాగరాజుకు ఉద్యోగులు, డాక్టర్లు, లాయర

03ATP15_03ATP15.qxd 15-02-2023 PM 11:11 Page 1

విద్యార్థిని వేదిస్తున్న వ్యక్తిపైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- ఎన్ఎస్యూఐ నాయకులు

ఎస్కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

భారతీయ జాతీయ విద్యార్థి సంగం (ఎన్ఎస్యూఐ) యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్పైన కేసు నమోదు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధికార ప్రతినిధి పులిరాజు మాట్లాడుతూ.. 2015-2017 బ్యాచ్ పొలిటికల్ సైన్స్ అయిపోయిన చిన్న శంకర్నాయక్ గత కొంత కాలంగా ఫార్మసీ చెందిన అమ్మాయి వెంటపడుతూ వేధిస్తున్నాడు. మంగళవారం రోజు క్లాస్ అయిపోయి హాస్టల్కు వెళ్తున్న సందర్భంగా మెయిన్ గేట్ ముందర అడ్డగించి వేదింపులు చేశారని ప్రిన్సిపాల్కు చెప్పడంతో ప్రిన్సిపాల్ వచ్చి అక్కడ ఉన్న చిన్న శంకర్నా యక్ను మందలించడంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు, పోలీసులు యూనివర్సిటీ విద్యార్థినీలకు రక్షణ కల్పించి విద్యార్థిని వేదిస్తున్న చిన్న శంకర్ నాయ కొపై న క్రిమినల్ కేసులు నమో దు చేయాలని పోలీసుల ను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గాయత్రి అశ్వర్థ, తిరు మలేష్, నాయుడు, తేజ, శేఖర్, మారుతి, గంగరాజు, శంకర్, సునీల్, రాకేష్, పతి, వీర, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న ఎన్ఎస్యూఐ నాయకులు

పొట్టి శ్రీరాములు హైస్కూల్ హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలి
డీఈవో, డీవైఈవోకు విద్యార్థి తండ్రి ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో మొదటి రోడ్డులో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశులు పై విద్యార్థుల తండ్రి ఎస్.ఆదాము బుధవారం డీఈవో యం.సాయిరాంని కలిసి మౌఖికంగా చెప్పడం జరిగింది. అలాగే అనంతపురం డీవైఈవోకి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...తాము అనంతపురం పట్టణంలోని ఇందిరానగర్లో నివాసం ఉంటున్నామని, తనకు దీపక్, దినేష్ అనే ఇద్దరు పిల్లలున్నారని, వీరు ప్రస్తుతం శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక బాలుర ఉన్నత పాఠశాలలో ఒకరు 8వ తరగతి, మరొకరు 6వ తరగతి చదువుతున్నారన్నారు. అయితే ఈనెల 6వ తేదీ ఆరో తరగతి చదువుతున్న దినేష్ని సాటి విద్యార్థులు బ్రేడుతో చేతి వేళ్లను కోశారన్నారు. కనీసం ఈ విషయాన్ని హెచ్ఎం తల్లిదండ్రులకు తెలియజేయలన్నారు. దీనిపై తాము హెచ్ఎంని నిలదీస్తే టీచర్లు మాకు సర్దిచెప్పి అక్కడ నుంచి పంపించారన్నారు. అంతే కాకుండా ఈనెల 14న పాఠశాలలోని సైకిల్ స్టాండ్లో తన కుమారుడు పార్క్ చేసిన సైకిల్ కనిపించడం లేదన్నారు. ఈ విషయాన్ని హెచ్ఎంకి, పిఇటికి చెబితే ఏమాత్రం పట్టించుకోకుండా చాలా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. కావున తన ఫిర్యాదుపై స్పందించి విచారణ చేసి హెచ్ఎం, పిఇటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఆ పాఠశాలను అప్పటి ఆర్జేడీ-అనంతపురం ఇన్ఛార్జ్ డీఈవో యం.వెంకట క్రిష్టారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణం మొత్తం అపరిశుభ్రంగా ఉండటంతో హెచ్ఎంపై ఆర్జేడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల్లో మళ్లీ వస్తానని, అప్పటిలోగా శుభ్రం చేయిం చకపోతే సస్పెండ్ చేస్తానని కూడా హెచ్చరిం చారు. అయినా కూడా అక్కడ పరిస్థితి అలాగే వుంది. అంతే కాకుండా అక్కడ పనిచేస్తున్న టీచర్లు, నాన్ టీచింగ్ సిబ్బంది లోని కొందరు సమయ పాలన పాటిం చకుండా ఎప్పుడు పడితే అప్పుడు పాఠశా లకు వచ్చి అటెండెన్స్లో సంతకాలు చేసి, ఫేషియల్ యాప్లో కూడా అటెండెన్స్ వేసి సొంత పనులపై భయటకు వెళ్తున్నాం ్ని, దీనికి హెచ్ఎం నిర్లక్ష్యమే కారణమని ఇతర పాఠశాలల ఉపాధ్యాయులు చర్చించుకుం టున్నారు. అంతే కాకుండా ఆ హెచ్ఎంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఆ హెచ్ఎంపై జిల్లా విద్యా శాఖ చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది తెలియాల్సి వుంది.



హెచ్ఎంపై డీవైఈవోకు ఫిర్యాదు చేసిన లెటర్

విచారణకు ఆదేశించిన డీఈవో :

.శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎంపై ఫిర్యాదు వచ్చిందని, ఆ ఫిర్యాదుతో పాటు మరిన్ని విషయాలు తన దృష్టికి వచ్చాయని, వీటిపై విచారణ చేసి నివేదిక అందజేయాలని అనంతపురం డీవైఈవోను డీఈవో యం.సాయిరాం ఆదేశించారు.

నేచర్ అండ్ హ్యూమానిటీస్ అంశంపై వివిధ రకాల పోటీలు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, జనజాగృతి సొసైటీ సంయుక్త ఆధ్వర్య ంలో లోకల్థీమ్ బేస్డ్ కార్యక్రమంలో భాగంగా నేచర్ అండ్ హ్యూమానిటీస్ అనే అంశం మీద యువతి యువకులకు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ బోటనీ హెచ్ ఓడి/ప్రొ ఫెసర్ రవిప్రసాద్రావు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త జిఎల్ఎన్ ప్రసాద్, ఎస్కె యూ రూరల్ డెవలప్మెంట్ ప్రొఫెసర్ శ్రీనివాసరెడ్డి, సెంట్రల్ యూనివర్సి టీ ఫ్యాకల్టీ ఓ ప్రణతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డా.రవిప్రసాద్రావు మాట్లాడుతూ.. యువతీ, యువకులు ప్రకృతి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని సమాజం పట్ల మానవత్వంతో వ్యవ హరించాలన్నారు. అనంతరం జీఎల్ఎన్ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిడిఓ శ్రీనివాస్, జన జాగృతి సొసైటీ అధ్యక్షులు వెంకటేష్ సభ్యులు, యువతి యువకులు పాల్గొన్నారు.

నేచర్ అండ్ హ్యూమానిటీస్ అంశంపై పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో
కల్లూరు హైస్కూల్ హెచ్ఎం,టీచర్ల తీరుపై అసంతృప్తి

గార్లదిన్నె, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు, టీచర్లకు సంబంధించిన డైరీలను, రికార్డులను పరిశీలించారు. బైజ్యూస్ ట్యాబులను వినియోగిస్తున్నారా? లేదా? అని కూడా ఆరా తీశారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని కూడా ఆరా తీశారు. అటెండన్స్, ఇతర రికార్డులను పరిశీలించారు. హెచ్ఎంకి, టీచర్ల మధ్య సమన్వయం లేదని, విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని టీచర్ల పర్య వేక్షణ సరిగ్గా లేదని, పాఠశాల ఆవరణం అపరిశుభ్రంగా ఉండటంతో డీఈవో హెచ్ఎం భాస్కర్నారాయణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు. ఈ లోటుపాట్లను వెంటనే సరిదిద్దుకోవాలని డీఈవో ఆదేశించారు.

ఆ తర్వాత గార్లదిన్నె మోడల్ స్కూల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ అటెండెన్స్, ఇతర రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు.

కల్లూరు హైస్కూల్, గార్లదిన్నె మోడల్స్కూల్లో రికార్డులను తనిఖీ చేస్తున్న డీఈవో యం.సాయిరాం

త్వరలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థు లంతా పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని, చదువులో వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఏడీ కృష్ణయ్య, ఎంఈవో తార చంద్రనాయక్, డీవైఈవో పద్మప్రియ, ఏపీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కారులో కర్ణాటక మద్యం - పట్టుకున్న పోలీసులు.. సీజ్

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ ఇ.నాగేంద్రుడు ఆదేశాల మేరకు అనంతపురం సెబ్ ఇన్స్పెక్టర్ ఆర్.రవిచంద్ర సిబ్బందితో అనంతపురం రుద్రం పేట బైపాస్ వద్ద విశ్వస నీయ మైన సమాచారం మేరకు బుధవారం ఉదయం ఒక టాటా ఇండికా కార్ను ఆపి తనిఖీ నిర్వహించగా, అందులో ఒక వ్యక్తి కర్ణాటక మద్యం అక్ర మంగా తరలిస్తూ పట్టుబ డినాడు. సదరు వ్యక్తి అనంతపురం రూరల్ వికలాంగుల కోట్లలలో నివసిస్తున్న బి.రమేష్, ఇతడు కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో వైన్షాపులో 2 కార్టన్ బక్సులలో మొత్తం 192 హేవార్డ్స్ చీర్స్ విస్కి టెట్రా పాకెట్స్ మద్యం కొనుగోలు చేసి అనంతపురంలో అధిక ధరతో అమ్ముటకుగాను కార్లో అక్రమంగా రవాణా చేస్తూ మార్గం మధ్యలో అనం తపురం సెబ్ అధికారులకు పట్టుబడ్డారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి మద్య ంను, టాటా ఇండికా కార్ను సీజ్ చేసి అనంతపురం సెబ్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైంది. తదు పరి జుడిషియల్ రిమాండ్కు తరలించారు. ఈ దాడుల లో అనంతపురం సెబ్ ఇన్స్ పెక్టర్ ఆర్. రవిచంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుకున్న మద్యంను చూపుతున్న పోలీసులు

పప్పుశనగను ప్రభుత్వమే కొనగోలు చేస్తుంది
వ్యవసాయాధికారి వేంకటేశ్వర ప్రసాద్

ఆత్మకూరు,
ఫిబ్రవరి 15 ప్రభావార్త

మండలంలోని రైతులు రబీలో సాగుచేసి పండించిన పప్పుశన గను ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయ డం జరుగుతుందని వ్యవసాయాధికారి వేంకటేశ్వర ప్రసాద్ తెలియజేశారు.గురువారం ఆత్మ కూరులో గల రైతు భరోసా కేంద్ర లో వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో ఆర్బికె సహాయకులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రబీలో పండించిన పప్పుశెనగను ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వానికి అమ్మేవారు తప్పని సరిగా ఆర్బికెలల్లో రిజిష్టేషన్ చేయించుకోవాలని తెలియజే శారు.పప్పు శనగకు కనీన మద్దతు ధర క్వింటాలుకు రూ 5335 నిర్ణయిం చబడినదని పేర్కొన్నారు.ఈ పంట నమోదు,ఈకెవైసీ పూర్తి చేసుకున్న రైతుల పంటను మాత్రమే పంటను కొనుగోలు చేయడం జరుగుతుం దిన్నా రు.కావున రైతులు ఈ నెల 25వ తేది లోపల ఈకెవైసీని తప్పని సరిగా చేయించు కోవాల ని,పంట నమోదు చేయించు కోవడం వల్ల వ్యవసాయ శాఖలో అమౌల వుతున్న సున్నావడ్డి,పంటల భీమా.వైఎస్ఆర్ శ్రేతు భరోసా,ఇన్పుట్ సబ్సీ డీ, పంటల కొనుగోలు మొదలైనవి అన్నింటికి అర్హులవుతారు అని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఏఈఒలు సుజిత,విజయ్కుమార్, వీఏఏలు, ఎంపిటలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న వ్యవసాయాధికారులు

పంట నమోదు సూపర్ చెక్ చేసిన ఏడిఏ మద్దిలేటి

శింగనమల,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో రబి పంట నమోదు సూపర్ చెక్ చేపట్టడానికి వ్యవ సాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఏడిఏ మద్దిలేటి బుధవారం వచ్చారు. ముందుగా మండలకేంద్రంలోని వ్యవ సాయ కార్యాలయంలో ఆ యన వ్యవసాయ సిబ్బందితో సమావేశమై అనంతరం 28 రికార్డులు, చెక్ లిస్టులో వచ్చాయని, వాటిలో శింగనమల గ్రామ పరిధిలోని పెద్దకుంట, గోవిందు రాయునిపేట చిన్న జలాలపురం తదితర ప్రాంతాల్లో పంట నమోదు చేసిన పంట పొలంలో ఉందా లేదా అని ఆయన సంబంధిత విఆర్ఏ, సర్వేయర్తో కలిసి తనిఖీ చేశారు. నీటి పారుదల ఏఏ రకం సాగు చేస్తున్నది, ఎన్నిరకాల విస్తీర్ణం సాగు చేస్తున్నారు, వరి నాటిన తేదీలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ, ఏఈఒ అక్కమ్మ, వ్యవసాయ సిబ్బంది అమరేష్, రాజారెడ్డి, సర్వేయర్ పవన్కుమార్, విఆర్ఏ రామాంజి, రైతులు సాంబ శివుడు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏడిఏ మద్దిలేటి

పార్టీ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లు ఆవిష్కరించిన ప్రభాకర్చౌదరి

అనంతపురం అర్బన్,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

వివేక క్రూర హత్యలో సూత్ర ధారులనుఎంత పెద్ద స్థాయిలో ఉన్నా కఠినంగా శిక్షించాలని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ అర్బన్ కార్యాలయంలో జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లు టిడిపి నాయకుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. వివేకా హత్యలోనింధితులను శిక్షించకపోతే నరహం తకులు మరింతగా రెచ్చిపోతారని, రాష్ట్రంలో ప్రజల ధనమాన ప్రాణాలకు రక్షణ ఉండదన్నారు. అందుకే హత్యలో సూత్రధారులను జాప్యం లేకుండా సిబిఐ, కోర్టులు శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారుతి కుమార్ గౌడ్, నగర ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, బుల్లె శివబాల, ముక్తియార్, కూచిహరి, మార్కెట్ మహేష్, గుర్రం నాగభూషణ, గోపాల్గౌడ్, ఎస్ఎం బాషా, పప్పూరు సుబ్బయ్య, జయం బాషా, తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పోతన్నకు అండగా అమ్మ సోషియల్ వెల్ఫేర్ అసోషియేషన్

శింగనమల,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నడవలేని స్థితిలో ఉన్నర బోయ పోతన్నకు అమ్మ సంస్థ వ్యవస్థాపకులు తరిమెల రమణారెడ్డి అండగా నిలిచారు. బుధవార ం ఆయన ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి మూడు నెలల నిత్యావస రసరుకులను, మూడు బస్తాల బి య్యం, భార్య బాబుకు పోతన్నకు దుస్తులు, దుప్పట్లు అందజేశారు. 15 వేల నగదు కూడా అందించి వారికి మనోధైర్యం నింపారు. వీటితోపాటు నివాసానికి అవసరమైన షెడ్డునిర్మాణం, వైద్య సేవలు అందించడానికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆ కుటుంబానికి అమ్మ సంస్థ నిత్యం అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

సహాయం అందజేస్తున్న తరిమెల రమణారెడ్డి

డిఈఓని సత్కరించిన ఎస్ఎస్ఎ నాయకులు

అనంతపురం న్యూటౌన్,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

నూతన జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాంకి ఎస్ఎస్ఎ ఎపి నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.రాజశేఖర్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శివశంకర్, లింగ మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకరయ్య, జిల్లా గౌరవ అధ్యక్షుడు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

డిఈఓని సత్కరిస్తున్న దృశ్యం

ఘనంగా శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ మీట్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్థానిక రుద్రంపేట బైపాస్ శ్రీ చైతన్య పాఠశాల ఏటిపి 10 బ్రాంచ్లో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి అనంతపురం జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి, స్పోర్ట్స్ ఫ్లాగ్ ఎగురవేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలకు వివిధ రకాల క్రీడల గురించి తెలిజేసి క్రీడలు మానసిక, శారీరక దారుఢ్యతను పెపొందించి విద్యార్థులలో చురుకుదనాన్ని పెంచుతాయని తెలియజేశారు. క్రీడలలో మెరుగైన ప్రదర్శన చేసిన విద్యార్థులకు వారి చేతులు మీదుగా ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, డిస్ట్రిబ్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీన్ సతీష్, ప్రైమరీ ఇన్చార్జ్ సరిత, జోనల్ పిఈటి విజయ్కృష్ణ, పిఈటి శివప్రసాద్, డాన్స్ మాస్టర్ శిష్ణు, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, ప్రీ ప్రైమరీ టీచర్స్ శైలజా, ఝాన్సీ, ఉమాదేవి, చైతన్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ మీట్లోని దృశ్యం

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విద్యార్థులకు సైన్స్ విజ్ఞాన అవగాహన కోసం ఐఎస్ఆర్ఓ స్పేస్ సెంటర్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కేయూ వైస్ ఛాన్స్లర్ ప్రొ. రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.ఎంవి. లక్ష్మయ్య, ఎస్కేయూ రెక్టార్ డా.ఎ.మల్లికార్జున విచ్చేసి ఎగ్జిబిషన్ను ప్రారంభించారు. అనంతరం ఇస్రో, డిజిఎం మురళీధర్ ఎగ్జిబిషన్లోని అంశాల గురించి, ఉపగ్రహ ప్రయోగాల గురించి క్షుణ్ణంగా వివికి వివరించడం జరిగింది. మొట్ట మొదట ప్రయోగాల గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా సులభమైన భాషలో వివరించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించడానికి నగరంలోని పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్ను ఆసక్తికరంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలో నిర్వహించడం జరిగింది. దాదాపుగా 3వేల మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ను తిలకిస్తున్న దృశ్యం

విజయవంతంగా పశువిజ్ఞాన బడి

నార్పల రూరల్,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పశువైద్యశాల ఆవరణలో బుధవారం ఉచిత గర్భ కోష శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ంలో ఎదకు వచ్చిన 35 పశువులు, చూలు నిలబడిన పశువులకు పరీ క్షలు నిర్వహించి తగిన వైద్యం అందించారు. అనంతరం పశు విజ్ఞాన బడి జరిపి ఏడాదికి ఒక దూడ ఎలా తీసుకోవాలో తెలియచేశారు. కావాలంటే పశువైద్యశాలలో 1000 దూడల వీర్యం అందుబాటులో వుందని, దీని ద్వారా 95 శాతం అవకాశం వుంటు ందని 500 రూపాయలకే ఎదసూదులు వేసే అవకాశం వుంటుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పశుగణా భివృద్ధి శాఖ ఉపసంచాలకులు డాక్టర్ సుధాకర్, అనంతపురం ఉపసంచాలకులు రమేష్రెడ్డి, పశుగణాభివృద్ధి సంస్థ డాక్టర్ వినోద్కుమార్, మండల పశువై ద్యాధికారి డాక్టర్ గోవిందరాజులు, డాక్టర్ రాధిక, సిబ్బంది చంద్రకళ, ధనలక్ష్మి, ఎహెచ్ఎలు కృష్ణవేణి, సురేష్, గోపాలమిత్రలు జయరాం, శివప్రసాద్, గురుప్రసాద్, కాటమయ్య, రాజారెడ్డి, రామ్మోహన్నాయుడు, వివిధ ఔషధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పశువులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా శిర్డిసాయి బాబా ఆరవ వార్షిక మహోత్సవం

రాప్తాడు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మండలకేంద్రంలోనిబిసి కాలనీలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్మించుకున్న శిర్డిసాయిబాబా ఆలయం 6వ సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బుధవారం ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళలు, గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఆరు సంవత్సరాల క్రితం ఆలయాన్ని గ్రామ ప్రజల సహకారంతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తలారి వీరప్ప, తలారి పుల్లన్న, జూటూరు నారాయణ, బుల్లె నాగన్న తదితర ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శిర్డిసాయి బాబా మూల విరాట్

ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొల్పిన ఆర్ఓ ప్లాంట్ను సాహితి గగన్ మహల్ సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది ప్రతాఫ్రెడ్డి ప్రారంభించారు. జూనియర్ కళాశాలలో త్రాగునీటి సమస్య నెలకొందని ప్రిన్సిఫల్ సుభద్ర మ్మ న్యాయవాది ప్రతాప్రెడ్డికి దృష్టికి తీసుకెళ్ళటంతో స ్పందిం చిన ఆయన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఈఒ సి.వి.రావుకు వివరించారు. దీంతో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పి.వి.రావు సౌజన్య ంతో జూనియర్ కళాశాలలో ఏర్పాటైన 500 లీటర్ల సామర్థ్యం కలిగిన ఆర్ఓ ప్లాంట్ను బుధ వారం న్యాయవాది ప్రతాఫ్రెడ్డి ప్రారంభించారు. వేసవికాలం ఉత్పన్నమయ్యే త్రాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఆర్ఓ ప్లాంట్ను నెలకొల్పిన సెంట్ర ల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఈఒ పి.వి.రావుకు అందుకు సహకరించిన న్యాయవాది ప్రతాప్రెడ్డికి జూనియర్ కళాశాల ప్రిన్సిఫల్ సుభద్రమ్మ కృతజ్ఞ తలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది నారాయణ రెడ్డి, సుబ్రమణ్యం, ఆక్కులన్న, మల్లిఖార్జున, దేవమ్మ, కవిత, విజయలక్ష్మి, ఎన్సిసి చంద్రశేఖర్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓ వాటర్ ప్లాంట్ను ప్రారంభిస్తున్న న్యాయవాది ప్రతాఫ్రెడ్డి

సాయివిజ్ఞాన్ పాఠశాలలో ఇస్రో-స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్

ఎగ్జిబిషన్కు హాజరైన సాయివిజ్ఞాన్ పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సా యి విజ్ఞాన్ పాటశాల నుంచి ఇ స్రో స్పేస్ ఆన్ ఎగ్జిబిషన్కి తీసు కువెళ్లడం జరిగింది. ఇందులో భా గంగా పాఠశాల డైరెక్టర్లు సి.కరు ణాకర్బాబు, ఎంపి శ్రీనివాసు లు, పాఠశాల ప్రధానో పాధ్యా యులు జి.లావణ్య రామ్ పాల్గొనడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులలో ఇ స్రో సాధజంచిన విజయాలపై అవగాహన కల్పించారు. ఉపగ్రహాలు స్యూ రూ పాన్ని పిల్లలకు చక్కగా వివరించారు. వివిధ రకాల ఇన్సాట్, ఐఆర్ఎస్, ఒసి ఎం, రిసాట్, ఆర్యభట్ట ఉపగ్రహాల మీద అవగాహన కల్పించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, యాజమాన్యానికి తమ ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు.

16 నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ

అనంతపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త బ్యూరో

కడప-అనంతపురం-కర్నూలు జిల్లాలో పట్టభద్రుల, ఉపాధ్యాయ, అనంతపురం లోకల్ అథారిటీ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 16వ తేదిన నామినేషన్లు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ కేతన్గార్గ్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు ఈ నెల 16వ తేది నుంచి 23వ తేది వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు జెసి ఛాంబర్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 18, 19 ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్లను స్వీకరించబడవన్నారు. ఈ నామినేషన్లను దాఖలు చేయు అభ్యర్థులు నామినేషన్లు వేసే సమయంలో జనరల్ అభ్యర్థులు అయితే 10వేలు, ఎస్సీ, ఎస్టీ అబ్యర్థులు అయితే 5వేలు ధరావత్తు సొమ్ముగా చెల్లించాలన్నారు. ఈ మొత్తాన్ని చలానా/నగదు రూపాలల

04ATP15_04ATP15.qxd 15-02-2023 PM 11:10 Page 1

ఇస్కాన్ వంటగదిని తనిఖీ చేసిన డీఈవో

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశం

- కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ

వార్త ప్రభావం

భోజన నాణ్యతని పరిశీలిస్తున్న డీఈవో యం.సాయిరాం

కెఎస్ఆర్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో

అనంతపురం న్యూటౌన్,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతి రోజు మధ్యాహ్న భోజనాన్ని సగం మంది విద్యార్థులు తినకుండా ఇళ్లు, హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుంటుండటం, మిగిలిన విద్యార్థులు వస్తులుండటంపై ఈనెల 15న వార్త దినపత్రికలో ఆ భోజనం మాకొద్దు బాబోయ్..! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఆ కథనానికి జిల్లా విద్యాశాఖ అధికారి యం.సాయిరాం స్పందించారు. బుధవారం డీఈవో, ఏడి క్రిష్ణయ్య, డీవైఈవో పద్మప్రియ, ఏపివో నాగరాజు కలిసి నగర శివారులోని ఇస్కాన్ వంట గదిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వంట తయారు చేస్తున్న విధానంపై ఆరా తీశారు. అలాగే నిత్యావసర సరుకులు, కూరగాయలను, వాటి నాణ్యతను, వంట గది శుభ్రతపై ఆరా తీశారు. కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు మీరు సరఫరా చేస్తున్న భోజనాన్ని సగం మందికిపైగా తినడం లేదని, విద్యార్థులే స్వయంగా ఫిర్యాదు చేస్తున్నారని, ఎందుకు తినడం లేదని సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. వంట ఎప్పుడు చేస్తున్నారని, ముందుగా తయారు చేయడం వలన నాణ్యత తగ్గుతుందా?, తయారు చేయడంలో నాణ్యత లోపిస్తుందా? అని ఆరా తీశారు. ఏది ఏమైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. మూడు రోజులు గడువు ఇస్తున్నామని, అప్పటిలోగా నాణ్యతలో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామని ఆ సంస్థ ప్రతినిధులను హెచ్చరించారు. అదే విధంగా డీఈవో కెఎస్ఆర్ పాఠశాలను తనిఖీ చేశారు. అక్కడ ప్రతి రోజు విద్యార్థులు ఎంత మంది మధ్యాహ్నం భోజనం తింటున్నారని హెచ్ఎంని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇదే విషయాన్ని విద్యార్థులను కూడా అడిగి తెలుసుకున్నారు. పలువురు మాత్రం భోజనం బాగలేకపోవడంతో తాము తినడం లేదని, అందువలనే ఇంటి నుంచి, హాస్టల్ నుంచి క్యారీ తెచ్చుకుంటున్నామని డీఈవోకే స్వయంగా చెప్పడం జరిగింది. ఇక నుంచి భోజనం నాణ్యతగా ఉంటుందని, తాను కూడా గురువారం ఇదే స్కూల్లో, మీతో పాటు కలిసి మధ్యాహ్నం భోజనం చేస్తానని, అప్పటికి బాగలేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యార్థులకు డీఈవో హామీ ఇచ్చారు. పాఠశాలల్లోకి భయటవుడ్ని తీసుకురానివ్వకూడదని హెచ్ఎంపై డీఈవో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం హెచ్ఎం కిరణ్మయికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. అలాగే గార్లదిన్నె మండలం కల్లూరు హైస్కూల్ హెచ్ఎం భాస్కర్ నారాయణకు కూడా షోకాజ్ నోటీసు జారీ చేశారు. గడువు లోపు వివరణ ఇవ్వాలని, ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

అన్ని ధర్మాలను గౌరవించినప్పుడే ప్రజలు సుఖ శాంతులతో జీవనం సాగించ వచ్చు

- టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

ఇస్తెమా ఏర్పాట్లను పరిశీలిస్తున్న టిడిపి కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

కదిరి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ఖురాన్‌లో అల్లాహ్ చెప్పిన స్ఫూర్తిని అనుసరించి అన్ని ధర్మాలను గౌరవించినప్పుడే సృష్టిలో ప్రజలు సుఖశాంతులతో జీవించి, ప్రేమాను రాగాలు పెంపొందేందుకు వీలవుతుందని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో మార్చి 3, 4వ తేదీల్లో జరిగే ఇస్తెమా ఏర్పాట్లను బుధవారం కందికుంట పరిశీలించారు. అనంతరం కం దికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. అల్లాహ్ సందేశాలను అందరూ ఇనాలన్న సదుద్దేశ్యంతో ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని ముస్లిం మైనార్టీ సోదరులు, మత పెద్దలు, ఇమామ్‌లు, మౌజాంలు నిర్వహించడం ఎంతో హర్షించ దగ్గ విషయం అన్నారు. పెద్ద ఎత్తున తలపెట్టిన ఈ ఇస్తెమా కార్యక్రమానికి కొన్ని లక్షల మంది ముస్లిం మైనార్టీ సోదరులు అల్లాహ్ సూక్తులు ఇచ్చే భక్తి సందేశాలు వినేందుకు ఇక్కడికి తరలి వస్తారన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి సౌకర్యం, నీటి సౌకర్యం కల్పించి ఇస్తె మా కార్యక్రమానికి తరలి వచ్చే వారికి తమవంతు సహా య సహకారాలు అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఇస్తెమాలో కుల మతాలకు అతీతంగా హిందూ, ముస్లిం సోదరులు కలిసి ప్రార్థనాలు నిర్వహిస్తే స్నేహ, సౌభ్రాతృత్వాలు పెంపొందు తాయన్నా రు. అన్ని ధర్మాలు, సాంప్ర దాయాలు కలిసి ఉన్నప్పుడే ప్రశాంతమైన వాతా వరణం అందుబా టులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించి విజయవ ంతం చేయాలని కందికుంట పిలుపునిచ్చారు.

ముగిసిన సేవాలాల్ జయంతి ఉత్సవాలు

ఉత్సవాల్లో బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్న దృశ్యం

ఎమ్మెల్యే వైవిఆర్ ప్రత్యేక పూజలు గావిస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

గుత్తి మండలంలోని సేవాఘడ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న సంత్ సేవాలాల్ మహరాజ్ 284వ జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి. తెల్లవారుజాము న కన్యకలు, ముత్తైదువులు 108 కలశాలతో ప్రదర్శన గావించి మూలవి రాట్టుకు అభిషేకం గావించారు. అదేవిధంగా మహాభోగ్ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మాలదారులు ప్రదర్శన గావించి ఆలయంలో తమ దీక్ష విరమించారు. ఈ సందర్భంగా స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఉత్సవాలను పురస్కరించుకుని బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు గావించారు. ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ, అగ్నిమాపక నిరోధక సిబ్బంది, పోలీసుశాఖ, రవాణాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆం ధ్రా నుండే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ తదితర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు ఉత్సవాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీచైర్మన్ జగన్నాథరావు, ఉపాధ్యక్షులు కేశవనాయక్, అశ్వర్థనాయక్, శేఖర్‌నాయక్, రవీంద్రనాయక్, వెంకటరమణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

66వ రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన 66వ రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ స్కూల్ గేమ్స్‌లో అనంతపురంజిల్లా క్రీడాకారుల ప్రతిభ కనబరిచి అండర్ 17 గర్ల్స్ రెండవ స్థాన ంలో నిలిచారు. అండర్-17 బాయ్స్ 3వ స్థానంలో రావడం జరిగింది. ప్రతిభ కనబర్చిన క్రీడాకారుల జాతీయ స్థాయికి సెలెక్ట్ అవ్వడం జరిగింది. అండర్-17 గర్ల్స్ సాయి జ్యోతిక, పల్లవి సల్మా అండర్-17 బాయ్స్ ఆంటో ని, మనోజ్‌కుమార్ ఈ క్రీడాకారులను అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవికుమార్, పిడి వేణు, రమేష్, వెంకటేష్‌లు అభినందించారు.

అనంత జర్నలిస్టు రవికిషోర్ మృతి

రవి కిషోర్ (ఫైల్ ఫోటో)

అనంతపురం,
ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అనంతపురంలో వివిధ పత్రికల్లో పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ రవికిషోర్(60) బుధ వారం మృతి చెందా రు.రవికిషోర్ కొన్ని నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడు తూ మృతి చెందినట్లు తెలి సింది. ఆ ంధ్రజ్యోతి,వార్త తది తర దినపత్రికల్లో నబ ర్ ఎడిటర్‌గా పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.రవికిషోర్ మంచి చిత్రకా రుడు. గురువారం రవికిషోర్ మృతదేహానికి అంత్యక్రియలు జరుగుతాయి..

భక్తులకు కొంగు బంగారం హేమావతి

హేంజేరు సిద్ధేశ్వరస్వామి

(మొదటి పేజీ తరువాయి)అమరాపురం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

క్రిస్తూ పూర్వం ఏడవ శతాబ్దం నొళంబ రాజుల పరిపాలన సందర్భంగా హేమావతి గ్రామంలో హేంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించినట్లు శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. నొళంబల పరిపాలన కాలంలో హేమావతి గ్రామంలో వేద పాఠశాలలతోపాటు సంస్కృత పాఠశాల నృత్యాలను నేర్పడానికి నృత్య పాఠశాలలు కూడా నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. శిల్ప కళలకు కానచ్చిగా హేమావతి గ్రామంలో ఎక్కడ త్రవ్వినా కూడా విగ్రహాలు, శివలింగాలు లభ్యమవుతున్నాయి. ప్రస్తుతం త్రవ్వకాల్లో బయట పడిన నొళంబ రాజుల కాలం నాటి విగ్రహాలను కేంద్ర పురావస్తు శాఖ వారు ప్రత్యేక మ్యూజియం నిర్మించి అందులో భద్రపర్చారు. నొళంబ రాజుల కాలంలో హేమావతి గ్రామం రాజధానిగా ఉండేదని, దీని పరిధిలో దాదాపు 36వేల గ్రామాలు ఉండేవని ఆంధ్ర, కర్నాటక, తమిళ నాడు ప్రాంతాలకు చెందిన గ్రామాలు ఈ రాజధాని పరిధిలో ఉండేవని శాసనాల ద్వారా తెలుస్తోంది. భారత దేశంలో ఈశ్వరుడు మానకృతిలో దర్శనమివ్వడం హేమావతి గ్రామంలోనేననేది చరిత్ర పుటల్లో ఎక్కినది ఎక్కడ చూసినా ఈశ్వరుడు లింగాకారంలో దర్శనమిస్తాడు. కానీ ఇక్కడ మానవాకృతిలో స్వామి దర్శనమిస్తూ స్వామి యొక్క విగ్రహం చతుభాజాకారంలో ఉన్నది. కుడి ప్రక్కన అభయాస్తం, త్రిశూలం, ఎడమ వైపు అక్షయ పాత్ర, ఢమురకం, సిద్ధాసన స్థితిలో ఉన్న స్వామి నూదిటిపై త్రినేత్రం, జఠా జుటంపై గంగమ్మతల్లి వచ్చే భక్తులకు అభయాస్తం ఇచ్చేటు వంటి రూపంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.

18 నుంచి బ్రహ్మోత్సవాలు : - పవిత్ర పుణ్యక్షేత్రమైన హేంజేరు సిద్ధేశ్వరా స్వామి దేవాలయం శివరాత్రి సందర్భంగా ఈనెల 18 నుంచి బ్రహోత్సవాలను వైభవంగా నిర్వించడానికి ఆలయ కమిటి చైర మన్ మంజునాథ్, దేవాయశాఖ ఈవో నాగేంద్రకుమార్ లు కృషి చేస్తున్నారు. 18 న మహాశివరాత్రి రుద్రాభిషేకం, అఖండ పూజ, 19 భాను పల్లకి ఉత్సవం, 20 అగ్ని గుండం, 21 సిడి మానోత్సవం, 22 న చిన్న రథోత్సవం, 23 బ్రహ్మ రథోత్సవం, 24న వసం త్సోవం, శయనోత్సవ పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సిద్ధేశ్వరస్వామి బ్రహో మోత్సవాల సందర్భంగా విచ్చేసి భక్తులకు బెంగళూరుకు చెందిన హలుకూరు శ్రీధర్ తాగునీటి వసతిని మజ్జిగలను ఏర్పాట్లు చేస్తున్నారు. తాలుకా సర్పంచ్ తిప్పేస్వామి గ్రామ కార్యదర్శి నరేష్‌బాబు లు భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా పారిశుద్ధ్యంతోపాటు వివిధ మౌళిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నారు.

ఆర్టీటీ తమ స్త్రీ శక్తి ప్రాజెక్టులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ర్ట్రాషాలలో 8 లీజియన్లలోని 23 మంది మహిళలకు ఆటో రిక్షాలను పంపిణీ చేస్తున్న దృశ్యం. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నే ఫెరర్, ప్రాగ్రామ్ డైరెక్టర్ మంచో ఫెరర్, మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెరర్ మరియు బజాజ్ ఆటో ప్రైవేట్ లి. లీజనల్ మేనేజర్ మహేశ్‌లు పాల్గొన్నారు.

గిరిజనయువతలో మార్పులు రావాలి

- శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ట్రస్ట్ సభ్యులు ఆర్.జె.రత్నాకర్

పుట్టపర్తిటౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులు, యువతలో మార్పు రావాలని విద్యలో రాణించాలని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో బుధవారం 25 లక్షల వ్యయంతో ట్రస్ట్ చేయూతనిచ్చి నిర్మించిన మారెమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్టను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే గిరిజనులలో గణనీయమైన మార్పులువచ్చాయని, వారి జీవన శైలిలో మరింత మార్పు రావాలని అందు కు యువత ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సేవలను అందిపు చ్చుకోవాలని, ప్రతి యేటా 45 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మంది విద్యార్థులకు ప్రతి రోజూ రాగిమాల్ట్ అందించేందుకు ట్రస్ట్ ముందకు వచ్చిందన్నారు. దశల వారీగా మరిన్ని సేవలు అందించడానికి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. జిల్లాలోని పురాతన దేవాలయాల పునరుద్ధరణకు ట్రస్ట్ సహకారం అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబుళపతి, నెట్‌క్యాబ్ డైరెక్టర్ మాధవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సతీష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సేవా దృక్పదాన్ని పెంపొందించుకోవాలి

- రూరల్‌డెవెలెఫ్‌మెంట్ ట్రస్ట్ అధినేత మాంచు ఫెరర్

ఎంఆర్‌పిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాంచు ఫెరర్.

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని రూరల్ డెవెలెప్ మెంట్ ట్రస్ట్ (ఆర్డీటి) అధినేత మాంచు ఫెరర్ పిలుపునిచ్చారు. అనంతపురంలోని ఆర్డీటి కార్యాలయం నందు బుదవారం ఎంఆర్‌పిఎస్ (దాసరి సువర్ణరాజు వర్గం) రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు రూపొందించిన 2023 క్యాలెండర్లను మాంచు ఫెరర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆర్డీటి అధినేత మాంచు ఫెరర్ మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు నూతన క్యాలెండర్‌ను రూపొందించటం శుభపరిణామం ని ఈ నూతన సంవత్సరంలో మీరు ఒక గొప్ప విజన్‌తో అడుగుపెట్టి సమాజాభివృద్ధికి పాటుపడుతూనే దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాలని సూచించారు. సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారికి తోడ్పాటును అందిస్తూనే వారిని సేవా దృక్పదం వైపుగా నడిపించాల్సిన అవసరం ఎంతైనావుందనా ర్నారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు మాట్లాడుతూ ఆర్డీటి సేవకు ప్రతిరూపంగా లయన్స్‌క్లబ్ నిలుస్తుందన్నారు. ఆర్డీటి నిరుపేదలకు అన్నివిధాల సేవలు అమోఘమని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ ఆర్డీటి సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు.

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో వెనుకబడ్డ పామిడి

- రూరల్ కన్వీనర్ ఎంపికలో జాప్యం - ఎవరికి వారే యమునా తీరుగా వ్యవహరిస్తున్న టిడిపి నాయకగణం - నిస్తేజంలో టిడిపి శ్రేణులు

పామిడి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అటు అధికార వైసీపీ ఇటు ప్రతిపక్ష టిడిపిలు ఓటర్‌ను నేరుగా కలుసుకునేందుకు కార్యక్రమాలను రూపొందించు కుంటున్నాయి. ఈనేపద్యంలో గడప గడపకు మన ప్రభుత్వం అంటూ నియోజవర్గ ప్రజాప్రతినిధి, మండల స్థాయి ప్రజాప్రతినిధులు వైసీపీ నాయక గణం సచివాలయ ఉద్యోగులతో కలిసి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూ తనందిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆదరించి అభివృ ద్ధికి బాటలు వేయాలని కోరుతుండగా ప్రతిపక్ష టిడిపి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అంటూ వైసీపీ పభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచ ర్లను ప్రజలకు అందజేస్తూ రాష్ట్రం అభివృద్ధి సాదించాలన్న ప్రజా సంక్షేమం జరగాలన్న చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరుతుండటం అందరికీ తెలిసిందే. అయితే వైసీపీ చేపడుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆపార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరవ ్వతుండగా టిడిపి చేపడుతున్న ఇదేం ఖర మ్మ మన రాష్ట్రానికి కార్యక్రమా నికి ఆపార్టీ నియోజవర్గ ఇన్‌చార్జ్ ఉత్సాహంగా హాజరవుతు న్నప్పటికీ శ్రేణులు మాత్రం ఎవరికీ వారే యమునా తీరుగా వ్యవహరిస్తుండటం ద్వార ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను వివరించటం సఫలీకృతులు కాలేకపోతు న్నారన్నది పలువురి వాధన. ఈనేపద్యంలో టిడిపి అధినాయత్వ లక్ష్యానికి అనుగణంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించటంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పామిడి వెనుకబడినట్లు విశ్వసనీ య సమా చారం. ఇదేవిషయం పార్టీ అధినాయత్వం దృష్టికి వెళ్ళినట్లు తెలుస్తోంది.

రూరల్ కన్వీనర్ ఎంపికలో జాప్యం..?

గత ఏడాది అక్టోబర్‌లో టిడిపి సంస్తాగత ఎన్నికల్లో బాగంగా ఆపార్టీ పామిడి పట్టణ కమిటీని ఎన్నిక చేసిన అధిష్టానవర్గం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రూరల్ కమిటీని ఎందుకు నియమిచలేకపోతున్నారో అంతుపట్టని విధంగా తయారైంది. రూరల్ కన్వీనర్ పోస్టుకు దాదాపు 18 మంది పోటీలో నిలు వటం కారణంగా డిమాండ్ పెరగటంతో కమిటీ ఎంపిక అటు అధిస్టానవర్గం ఇటు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు తలనొప్పిగా మారింది. ఫలితంగా ఈమద్య జరిగిన ఆపార్టీ కార్యక్ర మాల్లో నాయకుల మద్య సమన్వయం కొరవడిన సందర్భాలు కో కొల్లలు. దీంతో పట్టణం రూరల్ ప్రాంతాల నాయకుల మద్య అంతర్గత పోరు మొదలైంది. పట్టణంలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనటానికి వచ్చిన రూరల్ ప్రాంత నాయకులను మీరెవరు ఇక్కడ పాల్గొనేందుకు రూరల్‌లో కార్యక్రమాలు చేసుకోండని కొందరు పట్టణ నాయకులు అనటం ద్వార ఇటీవల ఘర్షణ వాతవరణం నెలకొన్న విషయం అందరికీ తెలిసింది. పట్టణానికి చెందిన ఆపార్టీ నాయకుడు అంతా తాను చెప్పినట్లు నడుచు కోవాలని ఆదేశాలు జారీ చేస్తుండటం అది రుచించని రూరల్ ప్రాంత నాయ కులు మాకు పార్టీ ముఖ్యమని పార్టీ కోసం పని చేస్తా ము తప్ప ఎవరో వేసే ఆర్డర్లకు తాము తలొగ్గమని మాకు ఆత్మాభిమానం ముఖ్యమని భీష్మించుకుని ముందుకెళ్తుండటంతో పట్టణానికి చెందిన ఆ నాయకుడు రూరల్ ప్రాంతానికి చెందిన నాయకుల మద్య నెలకొంటున్న అంతర్గపోరులో కార్యకర్తలు ఎటు వైపు వెళ్తే భవిష్యత్తులో మాకేం జరుగుతుం దోనంటూ అటూ ఇటూ వెళ్ళలేక మధన పడుతుండగా ఆపార్టీ భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం.

నిస్తేజంలో టిడిపి : తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో నిస్తేజం నెలకొంది. ఒకప్పుడు జిల్లాలోనే టిడిపిపి కంచుకోటగా పేరొందిన ప్రాంతం పామిడి. ప్రస్తుత నేపద్యంలో నాయకత్వలేమి, నాయకుల్లో అనైఖ్యత కారణంగా కార్యకర్తలు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుండగా ఈప్రాంతంలో దాదాపు టిడిపి కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయని ఆపార్టీ వర్గాలే టీ స్టాల్స్ వద్ద గుసగుసలాడుకుంటుండటం చర్చానీయంగా మారింది. ఈక్రమంలో అధికారపార్టీని ఢీటుగా ఎదుర్కొని ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూనే కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ టిడిపి బలోపేతం చేయగల వారికి పదవులను కట్టబెడుతే భవిష్యత్తు ఎన్నికల్లో అంతోఇంటో పరువును నిలుపుకునే అవకాశముందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష విధానాలను నిరశిస్తూ ప్రధాన ప్రతిపక్షంగా టిడిపి నాయకులు కార్యకర్తలను సమస్వయం చేసుకుంటూ కార్యక్రమాలను రూపొందించుకోకపోవటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. టిడిపి ప్రభు త్వంలో పార్టీ పదవుల కోసం పోటీ పడుతూ ఒకరిపై మరొకరు ఆరోప ణలు సందించుకున్న సంఘటనలు జరుగగా పదవులను పొందిన వారంతా ప్రస్తు త తరుణంలో పార్టీని నడిపించేందుకు ముందుకు రాకపోవటంలో ఆంతర్య మేమిటని ఆపార్టీ శ్రేణులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రాదేశిక ఎన్నికల్లో నియోజవర్గ వ్యాప్తంగా వైసీపీ ఆదికృత సాధించినప్పటికీ మండల ంలోని వంకరాజుకాల్వ, గజరాంపల్లి ఎంపిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకోవటాన్ని గమనిస్తే ఇప్పటికీ కార్యకర్తలు పార్టీని వీడకుండా ఎప్పటికైనా పూర్వవైభవాన్ని సంతరించుకుని పట్టును నిరూపించుకునే అవకాశముందన్న బలమైన నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. టిడిపి అధినాయకత్తం పట్టణం రూరల్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై అవగాహణ కలిగివుండి వాటిపై పోరాటం చేస్తూనే రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా వ్యూహాలను రూపొం దించకలిగే వారికి పదవులను కట్టబెట్టాల్సిన అవసరం ఎంతైనావుందని ఆపార్టీ వర్గాలే బహిరంగంగా వాఖ్యానిస్తుండటం కొసమెరుపు.